క్లుప్తంగా

అర్బన్ ఎస్ఐగా సత్యనారాయణ



బద్వేలు అర్బన్: బద్వేలు అర్బన్ ఎస్ఐగా ఎం.సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్‌కు చెందిన ఈయన జిల్లాలోని చిన్నమండెం, చిన్నచౌకు, మైదుకూరు అర్బన్, కొండాపురం, పులివెందుల అర్బన్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు.

వాటర్ ఫిల్టర్ వితరణ

బద్వేలు అర్బన్ : స్థానిక పోరుమామిళ్ల రోడ్డులోని గ్రంథాలయానికి యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్నసుబ్బారావు రూ.10 వేలు విలుగ గల వాటర్‌ఫిల్టర్‌ను బుధవారం వితరణగా అందించారు. కౌన్సిలర్ చక్రపాణిఉమ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి

బద్వేలు అర్బన్ : టి.బి. వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.రవిబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రధానమంత్రి టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 44 మంది టి.బి. వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, జిల్లా ఫిజియోథెరపిస్టు డాక్టర్ విక్టర్‌మనోహర్, టి.బి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న పాల్గొన్నారు.

ప్రవీణ్ మాటలు హాస్యాస్పదం

ప్రొద్దుటూరు :హత్యాయత్నం కేసులోని ముద్దాయిలకు న్యాయం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి కోరడం ఆశ్చర్యంగా ఉందని ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత కార్యకర్త బెనర్జీపై గత నెల 28న సామాజిక సాధికార బస్సు యాత్ర రోజున టీడీపీ నాయకులు భరత్ కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న వీరికి న్యాయం చేయాలని వారి కుటుంబ సభ్యులతో ప్రవీణ్ మాట్లాడించడం విడ్డూరంగా ఉందన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రొద్దుటూరు :యోగివేమన విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌లో స్థానిక ఎస్‌సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీకాలేజి విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రిన్సిపాల్‌తోపాటు పీడీ ఎల్‌ఏ నిషాల్, అధ్యాపకులు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

పోరుమామిళ్ల: ఆప్కాస్ వచ్చాక ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. బుధవారం 50 పడకల ప్రభుత్వ వైద్యశాలలో ఆయన గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఆప్కాస్ రాకతో పరిస్థితులు మారాయని, ప్రతి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి నెల వేతనం క్రమం తప్పకుండా అందుతోందన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు తెలిపితే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సియం బాష, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడారు.

హెచ్ఐవీపై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం : హెచ్ఐవీ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ పి నరేష్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ డే వారోత్సవాల సందర్భంగా ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరులోని ఎన్‌జీఓ కార్యాలయ ఆవరణంలో బుధవారం సాయంత్రం రంగోలి పోటీలను నిర్వహించారు. అనంతరం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎల్ రామకృష్ణారెడ్డి, ఐసీటీసీ కౌన్సిలర్ బాలగంగిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రేవతికుమార్, శ్రీరాములు, ఎల్‌టీలు గోవిందరెడ్డి, బాష, సొసైటీ సిబ్బంది పుల్లయ్య, లక్ష్మీప్రసన్న, భాగ్యలక్ష్మి, ఉమామహేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే .. కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. సీఎంగా వైఎస్ జగన్ చేసిన మంచిని ఆ పార్టీ నేతలు ప్రజలకు వివరిస్తున్నారు. పథకాల లబ్ధి.. అభివృద్ధితో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందామంటూ పిలుపునిస్తున్నారు.



మైదుకూరు: సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



బద్వేలు అర్బన్: ఏపీకి జగనే ఎందుకు కావాలి పుస్తకాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

మైదుకూరు : అనేక సంక్షేమ పథకాలతో కుల, మత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారిని ఆదుకున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ మళ్లీ ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం మైదుకూరు మున్సిపాలిటీ 4వ సచివాలయం పరిధిలోని వాసవి నగర్‌లో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి, మేనేజర్ పరమేశ్వర్‌రెడ్డి, అధికారి సుబ్బరాయుడు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సమ ప్రాధాన్యం: డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్‌సుధ పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయనగర్ సచివాలయం పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయా కుటుంబాలకు గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాలు కింద చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళరాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, ఆర్.వి.సాయిక్రిష్ణ, వార్డు కౌన్సిలర్లు దుద్దుకూరుసత్యనారాయణ, ఓబుల్‌రెడ్డి, రవితేజ, నాగేశ్వర్‌రావు, వెంకటకృష్ణ, ప్రతాప్‌కుమార్, చెన్నకృష్ణారెడ్డి, గురివిరెడ్డి, మౌలాలి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చియ్యపాడులో సంక్షేమం, అభివృద్ధి

చాపాడు: మండలంలోని చియ్యపాడులో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ బాలనరసింహారెడ్డి, సర్పంచ్ ప్రసాద్ ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణిపాల్గొన్నారు.

రాజుపాళెం : పార్టీలకతీతంగా అర్హతగల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మండలంలోని చిన్నశెట్టిపల్లెలో బుధవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎంబీ శివశంకర్‌రెడ్డి , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, ఎంపీటీసీ శివనాగిరెడ్డి మాట్లాడారు.

ఖాజీపేట: ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి వచ్చేలా మీ ఆశీర్వాదం అందించాలని ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్ అన్నారు. పుల్లూరు సచివాలయ పరిదిలో ఈ రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కోఆప్షన్ సభ్యుడు కరీముల్లా , అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి సర్పంచ్ యేసురత్నం, ఎంపీటీసీ సుజాత, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మండల పరిధిలోని టి.చౌదరివారిపల్లె గ్రామంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ వీరనారాయణరెడ్డి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలు నిధులు డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు.

బద్వేలు అర్బన్: నవరత్నాలు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాటిరామసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం వీరప్పల్లి పంచాయతీ సచివాలయం ఆవరణలో ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చిన్నసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు జయసుబ్బారెడ్డి, శాంతకుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగిరెడ్డిశ్రీకాంత్‌రెడ్డి,సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలసపాడు (కాశినాయన) : జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన ప్రజలకు అందుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ గుండంహనుమంతరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వడ్డమాను గ్రామ సచివాలయం పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు.

పిడుగుపల్లెలో సచివాలయ పరిధిలో బుధవారం ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నగిలిసుదర్శన్ మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ అంకనగోవిందమ్మ, ఇండ్లదామోదర్‌రెడ్డి, కొండాశేషారెడ్డి, రమణారెడ్డి, సింగరయ్య, శ్రీరాములురెడ్డి, గురయ్య, సింగరయ్య, ఈఓపీఆర్‌డీ మురారి, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దువ్వూరు : జగనన్న ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఎం.ఎర్రబల్లె గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్‌చిరాకి బాషా, మండల సచివాలయాల కన్వీనర్ శంకర్‌రెడ్డి, మాచనపల్లె, ఎర్రబల్లె సర్పంచ్‌లు సుజాత, మదార్‌బీ, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సుదర్శన్ రెడ్డి, వీరమోహన్, మదార్ పాల్గొన్నారు.

రూపాయి లంచం లేకుండా పథకాలు

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: రూపాయి లంచం లేకుండా ప్రభుత్వం పేదలకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డుకు సంబంధించి స్వరాజ్యనగర్‌లో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే చూపించాలని కోరారు. 7వ వార్డుకు సంబంధించి గడిచిన నాలుగున్నరేళ్లలో రూ.20,00,36,490 లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పొందిన లబ్ధి వివరాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య ప్రకాశ్, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, కౌన్సిలర్లు కమాల్‌బాషా, సత్యం, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కమ్మక్క, గుమ్మళ్ల పద్మావతి, సుబ్బరాయుడు యాదవ్, ఏసీపీ మునిరత్నం పాల్గొన్నారు.



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

సచివాలయ వ్యవస్థతో పెను మార్పు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన సచివాలయ వ్యవస్థ సమాజంలో పెను మార్పు తీసుకవచ్చిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పోరుమామిళ్ల సచివాలయం–2 వద్ద జరిగిన 'జగనన్నే మళ్లీ ఎందుకు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైఎస్ ఎంపీపీలు సియం బాష, చెన్ను రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ కె. రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాష, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీలు ముర్తుజా, ఇస్సాక్, కోఆప్సన్ మెంబర్ అల్లా, ఎంపీడీఓ పాల్గొన్నారు.

నాగలక్ష్మీ ప్రతిభ గర్వకారణం

చాపాడు: గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయిని నాగలక్ష్మీ మ్యాథమేటిక్స్‌లో జాతీయ స్థాయిలో చూపిన ప్రతిభ రాష్ట్రానికి గర్వకారణమని సమగ్ర శిక్ష అభియాన్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ధనలక్ష్మీ అన్నారు. చాపాడు మండలం మొర్రాయిపల్లెలోని ఎంపీపీ స్కూల్‌లో పని చేస్తూ 'బేసిక్ మ్యాథమేటిక్స్ పర్మనెంట్ టీఎల్ఎం' జాతీయ స్థాయిలో విన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల వద్ద బుధవారం సన్మానించారు. ఎంఈఓ లు రవిశంకర్, వంశీకృష్ణ, కస్తూర్బా స్పెషలాఫీసర్ నాగలక్షుమ్మ, ఉపాధ్యాయ బృంధం తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం

అట్లూరు : అట్లూరు మండలం కుంభగిరి బీసీ కాలనీకి చెందిన పెరుగు గంగయ్య (45) అనే వ్యక్తి ప్రకాశం జిల్లాలో రైలు కింద పడి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గంగయ్య బేల్దారి పని చేసుకుని జీవనం సాగించేవాడు. రోజూ మాదిరి బుధవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. సాయంత్రం ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం మోడంపల్లి వద్ద 544 డీ జాతీయ రహదారికి సమీపంలో వెళుతున్న రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించాడు. ఎడమ చేయి పూర్తిగా తెగిపోయింది. 108లో గిద్దలూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. గంగయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి

– ఎంపీపీ కోడూరు చెన్నమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ చెన్నమ్మ

బి.కోడూరు : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్నిశాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు సహాయ సహకారాలు అందించి మండల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీపీ కోడూరుచెన్నమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీపీ కోడూరుచెన్నమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మండలంలోని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, పశువైద్యం, రెవెన్యూ, వైద్యం, ఐసీడీఎస్ శాఖల ఆధ్వర్యంలో మండలంలో ఆ శాఖల పనితీరు గురించి, వాటి ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తుమ్మలపల్లె ఎంపీటీసీ తేజస్విని, ఐత్రంపేట ఎంపీటీసీ విజయకుమారి, పంచాయతీరాజ్ ఏఈ నారాయణరెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ క్రిష్ణయ్య, ఏపీఓ రవీంద్రారెడ్డి, పశువైద్యాధికారి భరద్వాజ్, వ్యవసాయాధికారి కౌశిక, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య, ఏపీఎం సీతారామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



మాట్లాడుతున్న ఎంపీపీ నిర్మలదేవి

కలసపాడు : సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బోదనబోయిన నిర్మలదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సభా భవనంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో మౌళిక వసతులైన విద్య, తాగునీరు, వైద్యం, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాఖలవారీగా జరుగుతున్న పనులను, తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పీఆర్ ఏఈ ఏఈ హసీనాపర్వేజ్‌బేగం , ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అల్లాబకాష్ , ఉపాధి ఏపీఓ శివశంకర్‌రెడ్డి మాటాఛ్చిజుజీ. అనంతరం శాఖలవారీగా అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. జెడ్పీటీసీ అంకనపెద్దగురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, ఎంపీడీఓ మహబూబ్‌బీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీజీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కారు రుణం అందచేస్తున్న బ్యాంకు మేనేజరు

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు జనరల్ మేనేజరు పీఆర్ పడ్‌గెట్‌వార్ పేర్కొన్నారు. స్థానిక జార్జ్‌కారొనేషన్ క్లబ్‌లో బుధవారం ఏపీజీబీ ఆధ్వర్యంలో రుణ వితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళ రుణకేంద్రం ద్వారా గృహ నిర్మాణానికి, ఉన్నత విద్య, వాహనం కొనుగోలుకు, వ్యాపార అభివృద్ధి కోసం త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తామన్నారు. రీజనల్ మేనేజరు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు డిపాజిట్ పథకం ప్రగతి కుబేర్‌పై అన్ని బ్యాంకుల కన్నా అధిక వడ్డీ ఇస్తున్నామని, సీనియర్ సిటిజన్స్‌కు అదనపు వడ్డీ ఇస్తున్నామన్నారు. లబ్ధిదారులకు రూ.8కోట్ల చెక్కులను అందచేశారు.బ్యాంకు సీనియర్ మేనేజరు షరీఫ్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ నేషనల్ పార్కు అభివృద్ధి



మాట్లాడుతున్న సబ్ డీఎఫ్‌ఓ

ప్రొద్దుటూరు క్రైం : ఎర్రగుంట్ల రోడ్డులోని రాజీవ్‌గాంధీ నేషనల్ పార్కును అభివృద్ధి చేయనున్నట్లు ప్రొద్దుటూరు సబ్ డీఎఫ్‌ఓ దివాకర్ తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్కులో వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు గాను రూ. 20 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అంతేగాక రూ. 5 లక్షల ఎంపీ నిధులతో ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

జమ్మలమడుగు నగరవనానికి రూ. 1.4 కోట్లు మంజూరు

జమ్మలమడుగు ప్రాంతంలోని గండికోట రోడ్డులో ఉన్న పొన్నతోటలో రూ. 2 కోట్లతో నగరవనం ఏర్పాటు చేయనున్నట్లు సబ్ డీఎఫ్‌ఓ తెలిపారు. ఇందుకుగాను ప్రభుత్వం రూ. 1.4 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరలో 125 ఎకరాల్లో నగరవనం పనులు ప్రారంభించనున్నట్లు సబ్ డీఎఫ్‌ఓ అన్నారు.

పేదల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



లబ్ధిదారులకు భూపట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఖాజీపేట/దువ్వూరు: పేదలు అన్నిరకాలుగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకే భూపట్టాలను వారి అందిస్తున్నామని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. ఖాజీపేట, దువ్వూరు మండలాల్లో పేదలకు భూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసైన్‌మెంట్ కమిటీలో అర్హత కల్గిన వారిని గుర్తించి వారికి పట్టాలను అందించడం సంతోషకరంగా ఉందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అందిస్తోందని అన్నారు. వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. కులాల వారీగా సమ న్యాయం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందని అన్నారు. ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, తాహసీల్దార్, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, అగ్రహారం సోసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, పాల్గొన్నారు.

దువ్వూరు మండలంలోని కొన్ని గ్రామాల కేపీ ఉల్లి రైతులు కేపీ ఉల్లిని మార్కెట్ ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, తహసీల్దార్ రమకుమారి, ఎంపీడీఓ జగదీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, కోగటం వీరారెడ్డి, సంగన హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు : స్థానిక ఇండస్ట్రియల్‌ఎస్టేట్‌లోని శ్రీరామ్ ఆయిల్ మిల్లులో అయ్యప్పస్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఆయిల్‌మిల్ యజమానులు గువ్వల నారాయణరెడ్డి, రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వామి ఆధ్వర్యంలో స్వామికి పూజలు చేసి భజనలు చేశారు.

భక్తిశ్రద్ధలతో గౌరీదేవి ప్రతిష్ట

మైదుకూరు: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మైదుకూరు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం గౌరీదేవి ప్రతిష్ఠను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శివుని మాన్యం వీధిలోని వినాయక ఆలయం నుంచి గౌరీదేవిని ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారిశాలలో ప్రతిష్ఠించారు. గురువారం ఉదయం మణిద్వీప వర్ణన, సాయంత్రం దీపోత్సవాన్ని నిర్వహిస్తామని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు మాలేపాటి పద్మజ తెలిపారు.

పోరుమామిళ్ల: మహిళలు అత్యంత భక్తితో, నిండుమనస్సుతో ఆచరించే శ్రీ మంగళగౌరి పూజ బుధవారం స్థానిక శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రారంభమైంది. 5 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమంలో శుక్రవారం లక్ష కుంకుమార్చన నిర్వహిస్తారు.

గడప గడపలో సంతోషం

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ప్రతి గడపలో సంతోషం కనిపిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం పంచాయతీలో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లోని ప్రతి గడపను సందర్శించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడపాడురామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బుట్టినరసింహారెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటేశ్వర్‌రెడ్డి, పోలిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.